శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ప్రతి ఒక్కరికి సంపూర్ణ వైద్యం బ్రోచర్ ఆవిష్కరణ



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 7, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరికి సంపూర్ణ వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తదితరులు తెలిపారు. డైకాస్ రోడ్డులోని మంత్రి కాకాణి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా..? అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకంలో పలు వ్యాధులను చేర్చి ప్రతి ఒక్కరికి వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వైద్య సేవలు అందించారన్నారు. ప్రస్తుతం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత విస్తృతం చేసి ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీల ద్వారా ప్రతి ఇంటికి అవగాహన కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. జనవరి 18నుంచి నూతన ఆరోగ్యశ్రీ కార్డులను మంజూరు చేస్తున్నారని, అంతే కాక స్మార్ట్ ఫోన్లలో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ కూడా చేసేందుకు వైద్య సిబ్బంది ప్రజలకు సహకరిస్తారని అన్నారు. ప్రజలు ఆరోగ్యశ్రీ పథకం గురించి పూర్తి అవగాహనతో వైద్య సేవలు పొందాలని సూచించారు.

## శ్రీఇంద్రాక్షి అమ్మవారి దేవస్థానం పునఃనిర్మాణం



**మర్రిపాడు, డిసెంబర్7, ప్రభాతవార్త :** మండలంలోని చుంచులూరులో అతి పురాతనంగా వెలసి వెలుగొందుతున్న శ్రీ ఇంద్రాక్షి అమ్మవారి దేవస్థానం పునఃనిర్మాణం, శ్రీకేతామన్నేశ్వరస్వామి నూతన దేవస్థానం శంఖుస్థాపన కార్యక్రమాలను గ్రామస్తులందరూ కలసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కుర్తాళం పీఠానికి చెందిన పండితులు మాచవోలు రమేష్‌శర్మ, దేవస్థానం ప్రధాన అర్చకులు పలుకూరు మురళీకృష్ణశర్మ ఆధ్వర్యంలో వివిధరకాల హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంతో దేవస్థానాన్ని నిర్మించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## తుఫాన్ విషంలో అధికారుల చొరవ ప్రశంసనీయం




**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఇటీవల ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా అధికారులు చూపిన చొరవ ప్రశంసనీయమని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఆయన తుఫాన్‌కు సంబంధించిన విషయమై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్, ట్రాన్స్‌కో, వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అదేవిధంగా ట్రాన్స్‌కో శాఖకు సంబంధించి స్తంభాలు, విద్యుత్ వైర్లు ధ్వంసమైనా రాత్రింభవళ్లు కృషి చేసి అధికారులు, సిబ్బంది, సకాలంలో విద్యుత్ సరఫరా అందించేలా చొరవ తీసుకున్నారని, ఇందుకు వారిని కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన శాఖల వారీగా తుఫాన్ నష్టాలకు సంబంధించిన పరిస్థితులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డిచ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరి ప్రసాద్‌రెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంత్‌కుమార్‌రెడ్డి, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, కోవూరు సీఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

## తుఫాను సమయంలో అధికారుల పనితీరు అభినందనీయం



**నెల్లూరు, డిసెంబరు7 ప్రభాతవార్త-విద్య** మిచౌంగ్ తుఫాను సమయంలో జిల్లా అధికారుల పనితీరు అభినందనీయమని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తుఫాను ప్రభావంతో గత నాలుగు రోజులుగా జిల్లాలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంన్నారని, జిల్లా ఉన్నతాధికారులు అప్రమత్తమై, ఎప్పటి కప్పుడు నివారణ చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, ఎస్పీ తరుమలేశ్వర్‌రెడ్డి తుఫాను భాదితులను ఆదుకోవటంలో అహర్నిశలు శ్రమించారని, 21వేలమంది బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రాణనష్టం జరగకుండా కాపాడారన్నారు. ప్రధానంగా కార్పోరేషన్ కమిషనర్ వికాస్‌వర్మ తన సిబ్బందితో 12 గంటలలోపే బాధిత ప్రాంంతాల్లో నివారణ చర్యలు చేపట్టి తాగునీరు అందించటం జరిగిందన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు ఎంతగానో శ్రమించి త్వతిర గతిన విద్యుత్‌ను అనేక ప్రాంతాల్లో పునరుద్దించటం గర్వకారణమన్నారు. వరద ప్రాంతంలో బాధితులను తక్షణ సాయం కింద రూ.2500 నగదు, బియ్యం, రేషన్ అందించి ఆదుకుందని పేర్కొన్నారు. అలాగే రంగు మారిన, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయ్యాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను అదేశించటం జరిగిందని గర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలోలాగానే ప్రజలు పూర్తి వర్షాలతో సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఇదే ఒరవడిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కూడా ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. తుఫాను ప్రాంతాల్లో భాదితులను ఆదుకునేందుకు అదికారులు చూపిన చోరవకు ధన్యవాదాలు తెలిపారు.

## దెబ్బతిన్న వరి నారుమడులు పరిశీలన



సైదాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త తుఫాన్ కారణంగా సైదాపురం మండలంలోని పనసారెడ్డిపల్లి, గిద్దలూరు, కమ్మవారిపల్లి, తురిమెళ్ళ గ్రామంలో దెబ్బతిన్న వరినారు మడులను మండల వ్యవసాయాధికారిణి హైమావతి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలో సుమారు పది ఎకరాల్లో నారుమడులు నీటిలో మునిగి ఉన్నాయని, దీంతో రైతులకు 85శాతం రాయితీ ద్వారా విత్తనాలను ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. వరి పంటలో నీరు అధికంగా ఉన్నట్లయితే నీటిని పూర్తిగా తీసివేసి 20 కేజీల యూరియా, 20 కేజీల పొటాషియం వేయాలని, అలాగే నారుమడులలో నారుమడుల నుంచి కూడా నీటిని బయటకు పంపే మార్గం చేసి వెంటనే 5సెంట్లు నారుమడికి, ఒక కేజీ యూరియా, ఒక కేజీ పొటాషియంను వేసుకోవాలని అన్నారు. ఆమె వెంట వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## చోరీలతో భయపడుతున్న రైతన్నలు

**వింజమూరు, డిసెంబర్7, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో వరుస విద్యుత్ స్టార్టర్లు, మోటర్ల వైర్లు చోరీ జరుగుతుండడంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. బుధవారం రాత్రి యర్రబల్లిపాళెం, మోటచింతలపాళెం పొలాల్లోని రైతులకు సంబంధించిన విద్యుత్ మోటర్లు, కేబుల్ వైర్లు, స్టార్టర్లలోని రాగి వైర్లుచోరీకి గురయ్యాయని రైతులు తెలిపారు. గత రెండు మూడు నెలల్లో సుమారు 60మోటర్ల స్టార్టర్లలోని రాగి వైరు ,మోటర్ల కేబుల్‌వైర్లు చోరీ గురవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు పంచాయతీల్లో ఈచోరీలు అధికంగా ఉన్నాయని రైతులు వాపోతున్నారు. అసలే ప్రకృతి వైపరీత్యాలకు తీవ్రంగా నష్టపోతున్న రైతున్నలపై ఈ చోరీలు మరింత బాధాకరంగా ఉన్నాయని రైతులు వాపోయారు. సంబంధిత అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

# రైతులు ఎవ్వరు అధైర్యపడొద్దు : కాకాణి



పొదలకూరు డిసెంబర్ 7 ప్రభాతవార్త మిచాంగ్ తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటల గురించి ఏరైతులు అధైర్యపడొద్దని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు.పొదలకూరు మండలంలో తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను గురువారం ఆయన పరిశీలించారు. మండలంలోని చాటగుట్ల అయ్యగారిపాళెం,తాటిపర్తి గ్రామాలలో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలిం చారు.తుఫాన్ కారణంగా ఏ విదంగా రైతు నష్టపోయినా అన్ని రకాలుగా ఆదుకునేందుకు తగు చర్యలు తీసుకున్నామని చెప్పారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని తమది రైతు పక్షపాత ప్రభుత్వమని రైతులు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఇప్పటికే జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలతో అధికారులు తగు చర్యలు తీసుకునే పనిలో నిమగ్న మయ్యారని అన్నారు.ఈ ప్రభుత్వంలో తమకు న్యాయం జరగలేదు అనే మాట వినిపించకుండా ప్రతి రైతుకు న్యాయం చేస్తామని తెలిపారు. తుఫాన్ కారణంగా సాధారణ ప్రజలు ఎవ్వరు అయితే ఇబ్బందులు పడుతున్నారో వారిని కూడా ఆదుకుంటామని తెలిపారు.తుఫాన్‌కి ఇబ్బంది పడిన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించామని అన్నారు.వర్షాలకు ఇండ్లలోకి నీళ్ళు వచ్చిన వారికి కూలీ పనులు చేసుకోలేక ఇబ్బందులు పడే వారికి 25 కిలోల బియ్యం కేజి కందిపప్పు,లీటర్ పామాయిల్ తోపాటు,కేజి ఉర్లగడ్డలు,కేజి ఎర్రగడ్డలు, ఇవ్వనున్నట్లు తెలిపారు.నారుమళ్ళు దెబ్బదిన్న రైతులకు 80 శాతం సబ్సిడీతో రైతులు కోరుకున్న వరి విత్తనాలు ఇవ్వనున్నామని గురువారం నుండి లాంచనంగా ప్రారంభించామని తెలిపారు.రైతుల గురించి ఆలోచన చేయకుండా రైతులు నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వకుండా వెళ్లి పోయిన గత ప్రభుత్వంలోని నాయకులు రకరకాలుగా విమర్శలు చేయడం శోచనీయమని అన్నారు.ఈరాష్ట్రానికి 14 సంవత్సలుగా పనిచేసిన చంద్రబాబు విపత్తు సమయంలో సూచనలు,సలహాలు ఇవ్వాల్సింది బోయి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం నీచ సంస్కృతికి అద్దం పడుతుందని అన్నారు.దెబ్బతిన్న పంటలకు సంబందించి అంచనాలను తయారు చేయమని అధికారులకు చెప్పామని అన్నారు. అంచనాలు రూపొందించాక ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం రైతులను ఆదుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు, మండల అధికారులు, వైకాపానాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## రాజకీయపార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం




**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్7, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 2024వ సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల లిస్ట్ డ్రాఫ్ట్ రోల్,రేషన్‌లైజేషన్ వంటి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ వికాస్‌మర్మత్ సమావేశాన్ని నిర్వహించారు.కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో కమిషనర్ అధ్యక్షతన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం జరిగిన సదరు సమావేశంలో డిసెంబర్ 9వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తులు అన్లైన్లో అప్లై చేయుటకు 26వరకు అప్లై చేసిన ఫార్మ్స్ క్లియర్ చేయడానికి వెలగపూడి నుండి ఆదేశాలు ఉన్నాయని కనుక రెండు రోజుల్లో అన్ని ఎలక్షన్‌కు సంబంధించిన ఫార్మ్స్ అప్లై చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో నవీన్‌కుమా ర్,నరేష్,(బిజెపి),హరికృష్ణ(టిడిపి),రాజీ వ్‌రెడ్డి, బాలశంకర్‌రెడ్డి(వైసీపీ)రాజకీయపార్టీల ప్రతినిధులు,ఎన్నికల విభాగం అధికారులు,దేవికుమారి,నిర్మలానంద బాబా,శ్రీనివాసులు,ధనుంజయరెడ్డి,దసయ్య,ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయండి




**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్7, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేసి ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు,వీక్షకులు పాలొనేలా ప్రోత్సహం కల్పించాలని కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులకు సూచించారు.కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు.నెల్లూరు జిల్లా స్థాయిలోను, మండల,మున్సిపల్,నగరపాలక సంస్థ వార్డుల స్థాయిల్లో క్రీడల్లో పాల్గొనేవారికి అన్ని స్థాయిల్లోని అధికారులు,సచివాలయాల కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని టోర్నమెంట్‌లో ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.తమ పరిధిలో వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.డిసెంబర్ 15వ తేదీ నుండి జనవరి 26వరకు రాష్ట్రస్థాయిలో జరగనున్న టోర్నమెంట్‌లో క్రికెట్,కబడ్డీ,వాలీబాల్, ఖోఖో,బ్యాడ్మిం టన్,క్రీడలను కాంపిటీషన్ విభాగంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ఆసక్తి కలిగిన వారు సచివాలయాలతోపాటు 1902,అన్లైన్ విధానాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకునేలా అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో సెంట్రల్ సీఈఓ నాగరాజకుమారి,డిఎస్‌డిఓ యతిరాజులు,అదనపు కమిషనర్ శర్మద, టిపిఆర్ఓ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

**కావలి, డిసెంబరు 7 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని జనిగర్ల లేఅవుట్‌లో గురువారం ప్రముఖ రియల్టర్, వైసిపి నాయకులు జనిగర్ల మహేంద్ర యాదవ్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి అంబలి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భారీ స్థాయిలో అయ్యప్పస్వాములు ఈ పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్పస్వామి నామస్మరణ, అయ్యప్ప స్వామి పాటలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మహేంద్ర యాదవ్ స్వాగతం పలికి దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు. పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న వారందరిని జనిగర్ల మహేంద్ర యాదవ్ సాదరంగా ఆహ్వానించారు. భారీ స్థాయిలో అయ్యప్పస్వాములు రావడంతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. అయ్యప్పస్వాములు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు సహాయాన్ని అందించిన ఆయా ప్రాంతాల టీడీపీ నేతలు



నెల్లూరు డిసెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం మిచౌంగ్ తుఫాను కారణంగా నగరంలోని పలు డివిజన్లలోని స్థానికులు ఎంతోమంది తాగునీరు, ఆహారం లేక అలమటించారని, వాటిని దాదాపు వెయ్యిమంది ఆయా డివిజన్లలో ఉన్న బూత్ కన్వీనర్లు, బిఎల్‌ఏ, అధ్యక్షుడు, కార్యదర్శి, ఇన్‌చార్జ్‌లు ఏనలేని సేవచేశారని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని 49, 59వ డివిజన్లలో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా వరద బాధితులకు ఈ ప్రాంతాల్లో అధికారులు కూడా సకాలంలో వరద బాధితులకు తాగునీరు, ఆహారాన్ని సకాలంలో అందించలేకపోయారని, అలాంటి సమయంలో మాపార్టీ నాయకులు తాగునీరు. ఆహారం, బట్టలను అందించడం జరిగగిందన్నారు. వైసీపీ ప్రజాప్రతినిధుల అవగాహన లోపంతో ప్రజలు విపత్తుల సమయంలో అవస్థలు పడుతున్నారని ఆయన ఆరోపించాడు. తుఫాన్ సమయంలో తాను అందుబాటులో లేకపోయినా వారికి కావాల్సిన సహాయ సహకారాలను అందించానన్నారు. ప్రజలకు ఆపదలు వచ్చినప్పుడు టీడీపీ శ్రేణులు వారిని ఆదుకోవడంలో ఎల్లవేళలా ముందుటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పరిశీలకులు షేక్ కరిముల్లా, డివిజన్ ఇన్‌చార్జ్ ఖాదర్‌బాషా, నగర అధ్యక్షురాలు కప్పిర రేవతి, నన్నేసాహెబ్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉన్నతి మహిళాశక్తి ఆటోలు పంపిణీ



నెల్లూరు సిటీ, డిసెంబర్ 7, ప్రభాతవార్త మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు అందించి ఉన్నత స్థాయికి తీసుకురావాలని ఉన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా శక్తి ఉన్నతి పథకం ద్వారా ఆటోలను అందిస్తుందని మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తదితర ముఖ్య నేతలు ఉన్నతాధికారులు తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మహిళా శక్తి ఉన్నతి పథకానికి అర్హులైన ఎస్సీ, ఎస్టీ పొదుపు సంఘాల మహిళలకు గురువారం మంత్రి కాకాని క్యాంపు కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులతో కలిసి మహిళా శక్తి ఆటోలను పంపిణీ చేశారు. పచ్చ జెండా ఊపి ఉన్నతి మహిళా శక్తి ఆటోలను లబ్దిదారులైన మహిళలకు అందించారు. తుఫాన్ ప్రభావంతో అతలాకుతలమైన నేపథ్యంలో జిల్లా స్థితిగతులపై నష్టాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రోడ్లు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీరు ఏర్పాటు, ప్రభుత్వం నుండి అందించే ఆర్థిక సహాయం, ఉచిత బియ్యం, నిత్యవసర సరుకుల పంపిణీ అంశాలపైన సమగ్రంగా చర్చించారు.

## ఓటు వేసే విధానంపై అందరు అవగాహన కలిగి ఉండాలి



**కలువాయి డిసెంబర్ 7 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో ఓటు వేసే విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కలువాయి తహసిల్దారు జి.స్వర్ణ సంబందిత అధికారులు సూచించారు. గురువారం సచివాలయం ,1నందు ఇవిఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని డెమో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో సచివాలయం పరిధిలోని ఓటర్లు పాల్గొని ఇవిఎంల ద్వారా ఇఇపిఎటి ల ద్వారా ఓటర్‌కు ఓటు ఏలా వేయాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దారు స్వర్ణ మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 7 నుండి 16 వరకు 8 రోజుల పాటు ప్రతి పోలింగ్ బూత నందు ఆయా బూతు నందు ఆయా పరిధిలోని ఓటర్లకు ఇవిఎం ద్వారా ఓటు వేసే విధానం డెమో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ ఎస్‌కె మస్తాన్‌వలి,కలువాయి ,1,2 విఆర్‌ఒలు కరుణాకర్,దొరసానమ్మ,జూనియర్ అసిస్టెంట్ పఠాన్ అబ్బాస్‌ఖాన్, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,ఓటర్లు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటల నివేదిక

**కలువాయి డిసెంబర్ 7 ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో కలువాయి మండలంలో దెబ్బతిన్న పంటల నివేదికను మండల వ్యవసాయాధికారి వి.ప్రతాప్ ఆద్వర్యంలో గుర్తించినట్లు గురువారం వ్యవసాయ సిబ్బంది తెలిపారు. మండలంలో ఉయ్యాలపల్లి ,మాదన్న గారిపల్లి,కుల్లూరు, బద్వేలు ,బ్రాహ్మణపల్లి, కలువాయి, తోపుగుంట తెలుగురాయిపురం తోపాటు పలు గ్రామాలలో 195 ఏకరాలు డ్రమ్‌సీడ్ వరి, అదే విధంగా 2 ఎకరాలు నారుమళ్ళు దెబ్బతిన్నట్లుగా నివేదికను తయారు చేశారు. వీటితోపాటు వెరిబొట్లపల్లి గ్రామంలో 108 ఎకరాలలో పచ్చి శనగ, దెబ్బతిన్నట్లు నివేదించడం జరిగింది.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్ జీవో తో రైతన్నలకు తీవ్ర నష్టం



**వరికుంటపాడు,డిసెంబర్ 7,ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతన్నల పాలిట శాపంగా మారి ల్యాండ్ టైటిల్ యాక్ట్ జీవో ను తీసుకువస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఉదయగిరి బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు,టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు అన్నారు.గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో జీవోను తీసుకురావడం పేద,బడుగు,బలహీన వర్గాల రైతన్నలకు తీవ్ర అన్యాయం చేస్తుందనీ, భూ దోపిడిదారులకు ప్రభుత్వం అండగా నిలవడం కోసమే ఈ చీకటి జీవో ను తీసుకువచ్చిందని ప్రభుత్వం తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.ప్రభుత్వం రెవిన్యూ యాక్ట్ జీవో నెంబర్ 27-2023 ప్రకారం భూ సమస్యలు ఉన్న రైతులు న్యాయస్ధానాలను ఆశ్రయించకుండా అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే రైతుల పాలిట శాపంగా మారే ఆ జీవో ను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం 10న

**వింజమూరు ,డిసెంబర్7,ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజుచెరువు గ్రామ సమీపంలోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో ఈనెల 10వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందని ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ తెలిపారు. ఈ శిబిరానికి చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంబంధించిన వైద్యులు హాజరవుతారని తెలిపారు. శిబిరానికి వచ్చే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తారని, రవాణా ఖర్చులు ఇస్తారని ఆయన తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు



**మర్రిపాడు ,డిసెంబర్7,ప్రభాతవార్త :** మండలంలోని చిలకపాడులో గురువారం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మల్లిఖార్జునరెడ్డి ఆధ్వర్యంలో వికసిత్‌భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజల కోసమే ప్రధానమంత్రి నరేంద్రమోడి నిరంతరం కృషి చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,ప్రధానమంత్రి నరేంద్రమోడి కేంద్ర ప్రనభుత్వం అంత్యోదయ లక్ష్యంగాపనిచేస్తుందన్నారు. మోడిని ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన తెదేపా నేత రాజేష్



**వలేటివారిపాలెం డిశంబరు 7, ప్రభాతవార్త :** ఎస్‌బిఐ రిటైర్డ్ మేనేజర్ పిన్నిమరాజు ప్రభాకర రావువసంతల కుమార్తె చిరంజీవి శర్వాణిదివ్య జ్యోత్స్న చిరంజీవి కౌశిక్‌ల వివాహానికి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ హాజరయ్యారు. నూతన వధూవరులను నిండు మన స్సుతో కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదిం చరు. ఈ కార్యక్రమంలో పలువురు రాజేష్ అనుచరులు పాల్గొన్నారు.

## లింగపాలెంలో తెదేపా నేత ఇంటూరి

**వలేటివారిపాలెం డిశంబరు 7,ప్రభాతవార్త :** కందుకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మండలంలోని లింగపాలెం విచ్చేశారు.తెదేపా కార్యకర్త గొర్రెపాటి శ్రీనివాసరావు తండ్రి తాతయ్య దశదిన ఖర్మకు ఆయన హాజరయ్యారు.మృతుడు తాతయ్య చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహంతో కలిసి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార ్యక్రమంలో తెదేపా నేతలు వలేటి మధు, మన్నం వెంకయ ్య, గుడ్లూరు, కందుకూరు మండల తెదేపా అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు తదితరులు ఉన్నారు.

## వరద బాధితులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు డిసెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజను డ్రైవర్స్ కాలనీలో మిచౌంగ్ తుఫాను కారణంగా నిరాశ్రయులైన ఎంతోమంది స్థానికులైన వరద బాధితులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నదానం గురువారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, 26వ డివిజను ఇన్‌చార్జ్ గాలాజు శివాచారి, బూడిద పురుషోత్తంయాదవ్, నరసింహముదిరాజ్, మాధవి, కార్తీక్, హరీష్‌రెడ్డి, జువీద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి గ్లాసులు బహుకరణ

**వలేటివారిపాలెం డిశంబరు 7,ప్రభాతవార్త ;** నలదలపూరు పాఠశాల అభివృద్ధికి సహకరించాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు బీరకాయాల మాధవరావు కోరారు. మండలంలోని ఈ పాఠశాల విద్యార్థులకు గురువారం స్కూలు అసిస్టెంట్ కనిశెటి సుధాకరరావు సుమారు రూ.2వేలు విలువచేసే తాగునీటి గ్లాసులును బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాధవరావు మాట్లాడుతూ దాత చేయూత పలువురికి స్ఫూర్తినిస్తుందన్నారు.నలదలపూరు పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ స్కూలు ఎంతో పేరు ప్రఖ్యాతులున్నాయని, ఈ పాఠశాల పూర్వవిద్యార్థులు ఎంతో మంది రాజకీయ,విద్యారంగంలో అగ్రగాములుగా గుర్తింపు పొందినట్లు ఆయన తెలిపారు.

## రాష్ట్రష ప్రభుత్వం తెచ్చిన జీవో రైతులపాలిట యమపాశం

**ఉదయగిరి,డిసెంబర్7,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ లీగల్‌సెల్ అధ్యక్షులు లాయర్ సందిరెడ్డి రామారావు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పేరుతో నూతన జీవోను తీసుకుని రావడం జరిగిందని ఈ జీవో వలన రాష్ట్రంలోని పేద,బడుగు,బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ యాక్ జీవోనెం 27-2023 ప్రకారం భూ రెవెన్యూ సమస్యలు ఉన్న రైతులు న్యాయస్థానాలకు వెళ్లే అవకాశం లేకుండా పూర్తి రెవెన్యూ కనుసన్నలలోనే పరిష్కారం చేసుకోవాల్సిందిగా చట్టం తీసుకుని రావడంతో తద్వారా అధికారపార్టీ నాయకులకు రెవెన్యూ అధికారులు తలొగ్గే అవకాశం ఉందన్నారు.ఈ జీవో ద్వారా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు.ఈ జీవో రైతులపాలిట శాపంగా మార బోతుందని రైతు భూములను ప్రభుత్వం తన చెప్పు చేతల్లోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు.ఒక పక్క అధికారపార్టీ కనుసన్నలలో అధికారపార్టీ పనులు చేస్తూ రాష్ట్రంలోనే ప్రతిపక్ష నాయకులపై భూ అక్రమ కేసులు బనాయించడమే కాకుండా ఎన్నో ఏళ్ల తరబడి సాగుచేసుకుంటున్న భూములకు కొత్త సమస్యలు తీసుకువచ్చి రైతులకు ఇబ్బందికి గురిచేస్తుందని తెలిపారు.కొత్త చట్టం వల్ల రైతులు మరింత ఇబ్బందిపడే అవకాశం ఉందని తెలిపారు.న్యాయస్థానంలోనే న్యాయం జరుగుతుందనుకునే ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవో రైతులపాలిట యమపాశమని వారు తెలిపారు.రెవెన్యూ టైటిల్ యాక్ట్ జీవోను వెంటనే రద్దు చేయాలని లేకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతుసంఘ ప్రతినిధులతో తీవ్ర ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొల్లినేని వెంకటరామారావు ఆధ్వర్యంలో రైతులతో కలిసి అన్ని మండల కేంద్రాల్లో సోమవారం నుండి ఆదోళనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా



**ఉదయగిరి,డిసెంబర్7,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోము అనీల్‌కుమార్‌రెడ్డి విలేకర్ల ముకాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలుగుప్రజల గుండె చప్పుడు కాంగ్రెస్ పార్టీ అని అనగారిన పార్టీల ఆశాజ్యోతి ఇందిరమ్మ అని ఆంధ్రప్రదేశ్ ప్రజల చూపు హస్తం గుర్తువైపు మారుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం తధ్యమని తెలిపారు.తెలుగురాష్ట్రమైన తెలంగాణాలో ప్రజలు మార్పు కోరుకున్నట్లే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ విధివిధాలపై నమ్మకం పెంచుకుంటున్నారని తెలిపారు.నాటి ఇందిరాగాంధీ నుండి నేటి రాహుల్ గాంధీ వరకు తెలుగు ప్రజల హృదయాలలో కాంగ్రెస్ పార్టీ సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకుందని తెలిపారు.ఇటీవల రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన జోడో యాత్రకు దేశ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని దేశమంతా ఇందిరమ్మ పాలనకోసం ఎదురుచూస్తున్నారన్నారు.దివంగతనేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి జీవం పోశారని ఆయన మరణానంతరం పార్టీని పటిష్టం చేసుకోవడంలో కొంత నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవమేనన్నారు.రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పిసిసిఅధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పిలుపుమేరకు రాజకీయాల్లోకి రావడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆశయ సాధనకు కృషి చేస్తానని,తన సొంత నియోజకవర్గమైన ఉదయగిని నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు ఆదేశిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి తోడుగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పెద్దూరు కోనేటిమిట్ట ఏరియాలో తుపాన్ కారణంగా చెట్టు విరిగి పడి ఎస్‌కె నూర్జహాన్ కి గాయాలు అవడం జరిగింది. వైద్యం తీసుకుంటు గురువారం మృతి చెందడం జరిగింది. ఆ కుటుంబానికి తెలుగుదేశంనాయకులు ఎత్తుబడి ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆకుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి,ఎస్‌కె మీరావళి, సంగు లక్ష్మీనారాయణ, కామాక్షయ్య పాల్గొన్నారు.

## బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**సైదాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురం లోతట్టు ప్రాంతంలో ఉన్న గిరిజన కాలనీలు, పునరావాస కేంద్రంలో తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులకు గురైన సుమారు 45 మంది కుటుంబాలను అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా జడ్పీహైస్కూల్ నందు మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్, గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ చేతుల మీదుగా ప్రభుత్వం అందిస్తున్న 2500 నగదు, బియ్యం, నిత్యవసర సరుకులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్, వీఆర్వో రఘు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాన్ కారణంగా తాగడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరా..?



**తోటపల్లిగూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరపాలెం గ్రామస్తులకు ఆదివారం తాగునీరు అందించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా కరెంటు స్తంభాలు పడిపోయాయి. తాగడానికి నీళ్లు లేక సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో కూడా ప్రజలు అవస్థలు పడుతుంటే ఏ ఒక్కరూ కూడా పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కానీ, ప్రభుత్వ అధికారులు కావచ్చు ఇంత నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం దారుణం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలో తుఫాన్ కారణంగా ఇల్లు కూలిపోయాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూడా నేలకొరిగాయి. చాలా గ్రామాల్లో ప్రజలకు తాగడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి మూడు నెలల వ్యవధిలోనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పట్టించుకుంటారా లేకపోతే ఈ ప్రభుత్వానికి ఇంకా 90 రోజులే గడువు తీరిపోతుంది. రాబోయే ప్రజా ప్రభుత్వంలో జనసేన, తెలుగుదేశం పార్టీలు కలిసి ప్రజలకు ఏ ఇబ్బంది ఉన్న క్షణాల్లో ఆ సమస్యలను పరిష్కరించడానికి అడుగులు ముందుకు వేస్తాం, సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల్లారా ఇకనైనా కళ్ళు తెరవండి, మాటల గారడి చేసే పాలకులను నమ్మవద్దు, మీకు ఎప్పుడు ఏ సమస్య ఉందన్న వెంటనే అందుబాటులో ఉండే నాయకులనే హక్కున చేర్చుకొని వారినే ఆదరించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ గుమ్మినేని వాణి, భావాని, తోటపల్లిగూడూరు మండల నాయకులు శరత్, వెంకటాచలం, మండల కార్యదర్శి శ్రీహరి, స్థానికులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణనపై సమావేశం



**బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ పెంచలశ్యామ్ ఆద్వర్యంలో కులగణన సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించబోవుచున్న కులగణనకు అన్ని కులాల వారిని,ప్రముఖులను సమయాత్తం చేసేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.నాయకులు,కుల పెద్దలు స్థానిక నాయకులతో పంచాయితీ కార్యదర్శులతో కలిపి ఈ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు కాసా శ్రీనివాసులు,రామిశెట్టి కళ్యాణ్ పలు సందేహాలు వ్యక్తం చేయగా ఎంపిడిఒ వాటిని నివృతి చేశారు. ఆడుదాం ఆంధ్రలో ప్రజలందరు,క్రీడాకారులు సహకరించాలని ఆయన కోరారు.క్రీడాకారులు రిజిష్టేషన్ చేయిం చుకోని సహకరించాలని కోరారు.క్రీడలలో పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు.

## తుపాన్ సమయంలో చెట్టు పడి మహిళ మృతి



**బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని కోనేటిమిట్ట వద్ద షేక్ నూర్జహాన్ అనే మహిళ తుఫాన్ సమయంలో చెట్టు పడడంతో గాయాలు అయి మృతి చెందింది. చెట్టుపడి గాయాలు పాలైన ఆమహిళను ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతు మృతి చెందింది.వారిది చాలా పేద కుటుంబం ప్రభుత్వం వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తుపాన్ బాధితులకు బియ్యం పంపిణి



బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని నగరపాలక పంచాయితీలోని 18 వార్డులో కాలువగట్టుపైన ఉన్న తుఫాన్ బాధితులకు కౌన్సిలర్ మోర్ల జయంతి,వైసిపినాయకులు మోర్ల భరత్ ఒక్కోక్కరికి 25 కేజిల బియ్యం,కందిపప్పు,నూనెప్యాకిట్,కేజి ఉర్లగడ్డ,కేజి యర్రగడ్డలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పుచ్చికట్ట పెంచలయ్య, మల్లి, విఆర్‌ఒ జైకుమార్,విఆర్‌ఎ ప్రకాష్ డాలర్ శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా



**బిట్రగుంట, డిసెంబరు 7 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో తాగునీటి పథకం మరమ్మతులకు గురైన నేపథ్యంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో గురువారం నుండి పరిస్థితి మెరుగైనంత వరకు తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్ తెలిపారు. మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, వైసిపి మండల యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాగాల ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో తాగునీటిని సరఫరా చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు ఎండ్లూరి తిరుపతి, ఎండ్లూరి శ్రీనివాసులు, దుంపా సురేష్‌రెడ్డి, బుజ్జమ్మ, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

**ఆర్‌డబ్ల్యుఎస్ సహకారంతో...**కొత్తూరు గ్రామంలో ఆర్‌డబ్ల్యుఎస్ సహకారంతో తాగునీటి బోర్లను యుద్దప్రాతిపదికపై మరమ్మతులు చేయిస్తున్నట్లు ఎంపిటిసి సుందర్‌రాజ్ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల తోడ్పాటుతో ఈ పనులు చేపట్టడంతో ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో విద్యుత్ సరఫరా పునరుద్దరణ

**బిట్రగుంట, డిసెంబరు 7 ప్రభాతవార్త** బోగోలు మండలంలో తుఫాన్, భారీ వర్షాల వల్ల గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని తొలగించి పూర్తి స్థాయిలో గురువారం నుంచి సరఫరా పునరుద్దరించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఇంకా ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తమ కార్యాలయాన్ని సంప్రదించాలని వారు కోరారు.

## 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలు

**బిట్రగుంట, డిసెంబరు 7 ప్రభాతవార్త** బోగోలు మండలంలో తుఫాన్, భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న నారుమడులు, వరినార్లు వేసిన రైతులకు త్వరలో 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాల్ని సరఫరా చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖాధికారిణి ఎస్.విజయలక్ష్మి తెలిపారు. దెబ్బతిన్న వరినార్లు, నారుమడులు వివరాల్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ శాఖ సహాయకులు నష్టాల వివరాలు సేకరిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ఎపిసిఆర్‌పిటి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన




**బిట్రగుంట, డిసెంబరు 7 ప్రభాతవార్త** బోగోలు మండలం తెల్లగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కలిగించారు. ఫోరం మండల శాఖ ఉపాధ్యక్షులు బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి వుండాలని, గురువులను, స్త్రీలను గౌరవించాలని, వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకోవాలని, ప్లాస్టిక్ సంచులు వాడకుండా గుడ్డసంచులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవన్‌కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టిన దూడలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త** : పశు రైతులు పుట్టిన దూడల ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని పశు సంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో గురువారం పశు సంరక్షణ బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూడ పుట్టిన వెంటనే జున్ను పాలు తాగించేలా రైతు దృష్టి పెట్టాలన్నారు. తద్వారా ఆ దూడలో రోగ నిరోధక శక్తి ఘననీయంగా పెరుగుతుందన్నారు. ధనుర్వాతం వ్యాధి సోకకుండా దూడ పుట్టిన వెంటనే ఒక టీకా, ఏడు రోజుల తర్వాత ఒక టీకా, 21 రోజుల తర్వాత ఒక టీకా వేయించేలా రైతులు చొరవ తీసుకోవాలన్నారు. దూడ పుట్టిన వెంటనే బొడ్డు కోసి టించర్ అద్దేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. దీని వలన బ్యాక్టీరియా లోపలికి ప్రవేశించే అవకాశం ఉండదన్నారు. దీనిని దృష్టి పెట్టుకుని పాడి రైతులు పశు వైద్యులు ఇచ్చిన సలహాలు, సూచనలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సజ్జాద్, పశు సహాయకులు ఉన్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి




**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త** : ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రస్తుతం సమాజంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సీఎస్‌ఈ ఆధ్వర్యంలో ప్రారంభించిన జిస్ట్ కాంక్రీట్ హబ్‌లో ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతిక పద్ధతులను నేర్చుకునేందుకు ఈ హబ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ హబ్ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకుని దాని ద్వారా కంపెనీల్లో ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ హబ్ అద్భుతమైన ఫలితాలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌ఈ విభాగాధిపతి టి. సాయిప్రసాద్‌రెడ్డి, ఎస్‌అండ్‌హెచ్ విభాగాధతిపతి డాక్టర్ పీఎం కిషోర్, కోఆర్డినేటర్లు చైతన్య, వెంకటేశ్వర్లు , హరికృష్ణ, జయసూర్య, తదితరులు ఉన్నారు.

## కులగణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి




**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త** : కోవూరు మండలంలో ఈ నెలలో ప్రారంభించనున్న కులగణన సర్వేకు కుల సంఘాలు, ప్రజలు పూర్తిస్థా యిలో సర్వే బృందానికి సహకరించాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూ రులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఈ కులగణ నకు సంబంధించి వివిధ కుల సంఘాలు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతి నిధులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్వేకు వచ్చే బృందానికి ఇంట్లో ఉన్న ఎటువంటి పత్రాలు సమర్పించాల్సిన అవ సరం లేదన్నారు. కేవలం వారి వివరాలు, కులం, తదితర విషయాలు మాత్రమే వివరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశించిన ఈ కులగణన సర్వే పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికా ర్జున్‌రెడ్డి బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి,, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డిచ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త** : గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా ఇస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరు సెక్టార్ పరిధిలోని శాంతినగర్-2 అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు సరైన పౌష్టికాహారం తీసుకోకపోతే కాన్పు కూడా కష్టమవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాలు, గుడ్లు, ఆకు కూరలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త కేంద్రంలో పిల్లల ఎత్తు బరువులను ప్రతి నెలా తీసి రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. గృహ సందర్శన కార్యక్రమాన్ని ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త చేపట్టి గర్భవతులుకు , బాలింతలకు తగు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యమ్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి అంగన్‌వాడీల నిరవదిక సమ్మె



**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త** : అంగన్‌వాడీలకు వేతనాల పెంపు, గ్రాడ్యువిటీ, పెన్షన్ అమలు, ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8 శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా నిరవదిక సమ్మె అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపడతారని జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు వై. సుజాతమ్మ తెలిపారు. ఈ మేరకు గురువారం లేగుంటపాడు సచివాలయ కార్యదర్శికి సమ్మెనోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యువిటీని రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలకు పెంచాలన్నారు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాల కుటుం బంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే అంగన్‌వాడీల పదవీ విరమణ వయస్సు 62కు పెంచాలన్నారు. జిల్లాలో ఉన్న మినీ అంగన్‌వాడీలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. తమ న్యాయమైన కోర్కెలు పరిష్కారం అయ్యేవరకు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు టి. అపర్ణ, ఎం. భవాని, బి. మనీషా, ఎస్‌కే రమీజా, ఎస్‌ఏ గౌసిన్నిసా ఉన్నారు.

## తుఫాన్ బాధితులకు చీరలు, దుప్పట్లు పంపిణీ



**కావలి రూరల్, డిసెంబరు 7 ప్రభాతవార్త** మిచౌంగ్ తుఫాన్ వల్ల కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీ వద్ద వున్న కొత్త గిరిజన కాలనీలో ఇళ్ళలోకి నీరు చేరి గిరిజనులు ఇబ్బందులు పడుతుండటంతో హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా ఆధ్వర్యంలో గురువారం వారికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేసి భోజన వసతి కల్పించారు. ఘనీబాషా తన చిన్నపాటి మిత్రుడు పెళ్ళూరు కృష్ణంరాజు దాతృత్వంతో ఆయన తల్లి స్వర్గీయ పెళ్ళూరు సరోజనమ్మ ప్రథమ వర్దంతి సందర్భంగా గిరిజనులకు చీరలు, దుప్పట్లు అందజేసి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రుడు పెళ్ళూరు కృష్ణంరాజు తన తల్లి ప్రథమ వర్దంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం పేదలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. తుఫాన్ కారణంగా ఎంతో మంది నిరాశ్రులయ్యారని దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా సభ్యులు యం.మాలకొండారెడ్డి, సంస్థ సలహాదారు చేవూరు ప్రభయ్య, దాత కుటుంబ సభ్యులు పెళ్ళూరు భవిష్య, పెళ్ళూరు నీరజ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు పునరుద్దరణ



**కావలి రూరల్, డిసెంబరు 7 ప్రభా తవార్త** మిచౌంగ్ తుఫాన్ కారణంగా గాలి, వానకు కావలి మున్సిపాల్టీ పరి ధిలోని 30వ వార్డు రైల్వే స్టేషన్ నుండి ఉదయగిరి బ్రిడ్జి వరకు దా దాపు ఆరు విద్యుత్ స్తంభాలు నేల కొరిగి విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడింది. దీంతో ఆ ప్రాంత విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో విద్యుత్ డిఇ బెనర్జీ, ఎఇ వసంతరావులు దగ్గరుండి కాంట్రాక్టర్ రామిరెడ్డి కృష్ణారెడ్డి చేత కొత్త విద్యుత్ స్తంభాలను వేయించి విద్యుత్ సరఫరాను పునరు ద్దరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధ న్‌రెడ్డి అభిమాని పంగా వెంగళ్‌రెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకుంటున్న జగనన్న



**వరికుంటపాడు,డిసెంబర్ 7,ప్రభాతవార్త** : ఆపద లో ఏ ప్రభుత్వం స్పందించని విధంగా జగనన్న ప్రభుత్వం నిరాశ్రయులను ఆదుకుంటున్నారనీ కాంచెరువు గ్రామ సర్పంచ్ మందలపు మల్లిశ్వరి అన్నారు.గురువారం తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున ఆధ్వర్యంలో ప్రభుత్వం అందజేసిన నిత్యవసర సరుకులను మిచౌంగ్ తుఫాన్ లో చిక్కుకొని,ఇబ్బందులు పడుతూ కాంచెరువులోని ప్రత్యేక షెల్టర్ లలో ఉన్న 13 కుటుంబాలకు సర్పంచ్ మందలపు మల్లిశ్వరి సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజలకు అన్ని వేళల ఆదుకునే ప్రభుత్వం అని,భాధితులకు నగదుతో పాటు,నిత్యవసర సరుకులను త్వరితిగతిన అందజేసి,వారికి అండగా నిలిచారన్నారు.అలాగే గొల్లపల్లి గ్రామంలో 11 కుటుంబాలకు సర్పంచ్ జయంపు నారాయణమ్మ సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమములో విఆర్‌ఓలు ఆంతోనిబాబు,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది



**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త** : అకాల వర్షాలు, తుఫాన్ కారణంగా ఉద్యానవన పంటలు , వరి సాగు చేసిన రైతులు నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని , ఈ విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలంఒ ఇనమడుగు గ్రామంలో ఇటీవల తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఆకు తోటలు, అరటి సాగు తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అకాల వర్షాలు , తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని ఈ విషయంలో ఎటువంటి పక్షపాతం లేకుండా పంట నష్టం అంచనాలు తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. వరినాట్లు , నారుమడులు పోసి నష్టపోయిన ప్రతి రైతుకు 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలు అవందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చిరన్నారు. జిల్లా ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గురువారం ప్రారంభించారన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటలకు 32 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంఛనా వేయడం జరిగిందన్నారు. వ్యవసాయం చేయాలంటే ప్రకృతి మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా ఎక్కడైనా పంట కాలువలకు సంబంధించి చెత్తా చెదారం కారణంగా నీరు పారకపోతే వెంటనే సంబంధిత ప్రాంత రైతు ఆవిషయాన్ని వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రస్తుతం జిల్లలో 60 వేల ఎకరాల్లో నారుమడులు దెబ్బతిన్నాయని, 10 వేల ఎకరాల వరకు నాట్లు వేసిన పొలాలు కూడా దెబ్బతిన్నాయని ప్రాథమిక అంఛనా వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ పంటలకు సంబంధించి సర్వే ప్రక్రియ జరుగుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో దెబ్బతిన్న అరటి, తమలపాకు తోటలను నిశితంగా పరిశీలించి రైతులను ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వంసత్‌కుమార్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మీరారెడ్డి, వెంకటరమణారెడ్డి, సుధీర్‌రెడ్డి,మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి విశాల్, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్వేతలేఖ, రైతులు ఉన్నారు.

## కాంగ్రెస్‌నాయకుల సంబరాలు

**సీతారామపురం డిసెంబర్ 7 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్‌నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు.తెలంగాణా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయడంకా మోగించిన సంగతి విదితమే. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి గా యనమడల రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తున్న శుభసందర్భంగా బసినేనిపల్లి గ్రామంలో సీతారామపురం మండల కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ కానాల హాజరత్తయ్య ఆధ్వర్యంలో గురువారం బాణా సంచి పేల్చి కేకును కట్ చేసి కాంగ్రెస్‌పార్టీనాయకులు,కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.అనంతర కానాల హాజరత్తయ్య మాట్లాడుతు కిందస్థాయి నుండి ఎంతో కష్టపడి రాజకీయంగా అంచలంచలుగా ఎదిగి నేడు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేయడం ఆయనకు మరెవ్వరు సాటిలేరని నిరూపించుకున్నారు. రెవంత్‌రెడ్డి సారద్యంలో తెలంగాణారాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని,తెలంగాణా రాష్ట్రంలోని ప్రజలు కాంగ్రెస్‌పార్టీ సాంద్యంలో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుడ్ని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు మరియు మాజీ సర్పంచ్ కాణాల ఖాజావళి, అమీలపోగు సైమన్ అమలపోగు ఎరుకలయ్య, కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలు ప్రజలపాలిట వరాలు

ఉదయగిరి,డిసెంబర్7,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని బిట్-1 సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఉదయగిరి జడ్పిటిసి సభ్యులు మోడి రామాంజనేయులు, ఉదయగిరి సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైసీపీ మండల కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రత్యక్షంగా నగదు పంపిణీ చేస్తూ ప్రజలు ఆర్థికంగా బలపడినప్పుడే పేదరిక నిర్మూలన జరిగి సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వినూత్నంగా ఆలోచించి అనేక సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు.రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపిస్తూ ఆర్థిక అభివృద్ధిలో పదుల సంఖ్యలో ఉన్న రాష్ట్రం నేడు 9వ స్థానానికి వచ్చిందంటే ముఖ్యమంత్రి ఆలోచనా విధానమే దానికి కారణమని మోడి రామాంజనేయులు తెలిపారు.వాలంటీర్లు,గృ హసారధు లు,కన్వీనర్లు అందరూ కలిసి సమిష్టిగా ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మల్లికార్జున, హరి,వైస్ ప్రెసిడెంట్ ముర్తుజా,ఎస్‌దానీ తదితరులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధుల పట్ల అప్రమత్తం- సర్పంచ్ సతీష్



**వలేటివారిపాలెం డిశంబరు 7,ప్రభాతవార్త** అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చుండి సర్పంచ్ ఇరపని సతీష్ ప్రజలకు సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు తాగునీరు కలుషితమవడం, పరిసరాలలో వర్షపునీరు, వృధానీరు నిలువుఉండడంతో అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. కావున ప్రజలు పరసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.గురువారం పంచాయతీ పరిధిలోని చుండి,కాకర్లపాలెం గ్రామాలలో పారిశుధ్యచర్యలు చేపట్టారు.నీరు నిలకడ ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లించారు.మురుగు కాలువల ప్రవాహనిరోధకాలును తొలగింపచేశారు. అదే విధంగా అమ్మపాలెం సర్పంచ్ ఓబులు కొండయ్య, ఆధ్వర యంలో అమ్మపాలెం, బంగారక్కపాలెం, అంకభూపాలపురం సర్పంచ్ పెగడ ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంకభూపాలపురం రామచంద్రాపురం గ్రామాలలో సైతం పారిశుధ్యచర్యలు చేపట్టారు.ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయించారు. ఈ కార్య క్రమంలో కార్యదర్శి అనిల్ కుమార్, వైసీపీ నేతలు చెన్నుబోయిన శ్రీనివాసులుతోపాటు పలువురు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



**కావలి, డిసెంబరు 7 ప్రభాతవార్త** క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారుల ప్రతిభను బయటకు తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఎంపిడివో కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులకు ఆడుదాం ఆంధ్ర క్రీడల కిట్లను ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం కొంతసేపు క్రికెట్‌ను ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలలో ప్రతిభ వున్న వారిని వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడలు ఎంతో ఉపయోగమని తెలిపారు. దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి కార్యక్రమాలు జరగవన్నారు. యువతలో వున్న నైపుణ్యాన్ని వెలికితీసి ప్రపంచానికి చాటిచెప్పాలనే ఈ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మంచి క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ క్రీడల్ని ముఖ్యమంత్రి జగనన్న ఏర్పాటు చేశారన్నారు. ఈ క్రీడలకు 12 కోట్లు ప్రైజ్ మనీని కూడా ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఒక క్రీడాకారుడిగా వుండబట్టే ఈ స్థాయికి ఎదిగానన్నారు. ఈ క్రీడలు డిసెంబరు 15వ తేది నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 3వ తేది వరకు జరుగుతాయన్నారు. కావలి నియోజకవర్గం నుండి ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే ప్రైజ్ మనీ కాకుండా కావలి నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు 50 వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో గెలిచిన జట్టుకు 25 వేల రూపాయలు, తృతీయ స్థానంలో గెలుపొందిన జట్టుకు 15 వేల రూపాయలు తన సొంత నిధులతో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ఎంపిడివో కృష్ణమోహన్, ఎంపిపి ఆలూరి కొండమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలను విజయవంతం చేయాలి



**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి క్రీడారంగంపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవని ప్రప్రథమంగా గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రవేశపెట్టడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా పరికరాల కిట్లను మండలంలోని 16 సచివాలయ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతలో క్రీడా నైపుణ్యం ఉన్నా దానిని వెలికి తీసేలా సరైన సదుపాయాలు లేవని గుర్తించిన ముఖ్యమంత్రి ఈ క్రీడల కోసం బడ్జెట్‌లో వంద కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అందులో ప్రైజ్ మనీ కింద 12 కోట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారన్నారు. కోవూరు మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఈ క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఎక్కువ మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనేలా చూడాలన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇటువంటి క్రీడల పట్ల ఆసక్తి చూపిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో వెలికి తీసిన ఆణిముత్యాలను మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ మంచి అవకాశాన్ని క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 13వ తేది వరకు ఈ ఆటల్లో ఆసక్తిగల క్రీడాకారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డిచ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంత్‌కుమార్‌రెడ్డి, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, కోవూరు సీఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి రఫీమ్, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వాముల గ్రామోత్సవం



**ఉదయగిరి, డిసెంబర్7, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి పట్టణంలో అయ్యప్పస్వాముల గ్రామోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు మోడి రామాంజనేయులు, వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. స్వామియేశరణం అయ్యప్ప అంటూ పట్టణ పురవీధులలో అయ్యప్పస్వాములు ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు. భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామిని పూజలు నిర్వహించి అనంతరం భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు నారాయణరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, ఓంకారం ప్రసాద్, ఉప్పుటూరి హరి, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథుని ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు



**వరికుంటపాడు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** కార్తీక ఏకాదశిని పురష్కరించుకొని స్థానిక సాయినాథుని ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో మహిళలు తమ దాతృత్వంతో పూజా కార్యాక్రమాలు నిర్వహించి, మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. వరికుంటపాడు, అండ్రావారిపల్లి, కనియంపాడు గ్రామాల మహిళలు, అయ్యప్ప మాలధారులు, శివమాల ధరించిన స్వాములు హాజరై పూజా కార్యాక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం ...కాకాని గోవర్ధన్‌రెడ్డి

**మనుబోలు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ వలన నారుమల్లు పోసుకొని నష్టపోయిన రైతులను ఆదుకుంటామనీ, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటామనీ రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాని గోవర్దన్‌రెడ్డి తెలిపారు. మండంలోని పిడూరు గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ , వైకాపా నాయకులు మన్నేమాల సాయి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఎల్లవులో దెబ్బతిన్న నారుమల్లును మంత్రి పరిశీలించారు. అనంతరం సచివాలయంలో దెబ్బతిన్న రైతులకు సబ్సీడి క్రింద విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ తీవ్ర నష్టాన్ని చేకూర్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రబీ సాగులో పోసుకున్న నార్లుమల్లు తెబ్బతిన్న రైతులకు 80 శాతం సబ్సీడితో ప్రభుత్వం ఇస్తున్న విత్తనాలను అందజేస్తున్నట్లు చెప్పారు. నష్టాలను తెలుసుకునేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తుఫాన్ సహాయాన్ని రెండింతలు అధికంగా అంటే 25 కేజిల బియ్యం, ఒక పామాయిల్ నూనె ప్యాకెట్, 2500 రూపాయల నగదు, ఉల్లగడ్డలు, ఎర్రగడ్డలు ఇస్తామనీ తెలిపారు. తుఫాన్ గాలులకు చెట్లు కరెంటు తీగలపై పడడంతో ఆ శాఖకు భారీ నష్టం జరిగిందని మంత్రి గోవర్ధన్‌రెడ్డి వివరించారు. ఫలితంగా గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తిందని, ట్యాంకర్ల ద్వారా కొన్ని చోట్ల నీటిని సరఫరా చేస్తున్నామనీ చెప్పారు. కరెంటు పునరుద్ధరణకు ఎపి ట్రాన్స్‌కో ఉద్యోగులు తీవ్రంగా శ్రమిస్తున్నారనీ, అసౌకర్యంగా ఉన్నప్పటికి వారిని మనం అర్థం చేసుకొవాలని తెలిపారు. ఈ సందర్భంగా తమ నిమ్మచెట్లు తుఫాన్ కు పడిపోయాయని ఆగ్రామ దళిత నేత దారా పోలయ్య అర్జీ ఇచ్చి ఆదుకోవాలనీ కోరారు. వెంటనే మంత్రి స్పందిస్తు హర్టీకల్చర్ ద్వారా నష్ట పరిహారం ఇప్పిస్తామనీ చెప్పారు. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయిధికారిణి సత్యవాణీ, ఎంపీపీ గుండాల వజ్రమ్మ, వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకటరమణారెడ్డి, సర్పంచ్ కొట్లపాటి చెంచు మునేయ్య, వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, ఎడిఎ శివనాయక్, ఎఓ షేక్ జహీర్, మాజీ సర్పంచ్ జగన్నాధం, వైకాపా నాయకుడు మొ చర్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని క్రమబద్దీకరించాలి



కావలి రూరల్, డిసెంబరు 7 ప్రభాతవార్త వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని క్రమబద్దీకరించాలని కోరుతూ కావలి మండల విద్యాశాఖాధికారులు బి.గోవిందయ్య, సి.హెచ్.వెంకట సుబ్బయ్యలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడారు. గత 12 సంవత్సరాల నుండి వివిధ శాఖలలో జిల్లా, మండల స్థాయిలో సిఆర్‌యంటిఎస్, యంఐఎస్, పిటిఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, మెసెంజర్స్, అకౌటెంట్స్‌గా పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు ప్రతిపక్ష నాయకుడుగా వున్నప్పుడు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే క్రమబద్ధీకరిస్తామని 1వ తేది జీతాలు అందిస్తామని చెప్పారన్నారు. ఆయన అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలవుతున్నా మాకు ఉద్యోగ భద్రత లేదన్నారు. ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదన్నారు. వెట్టిచాకిరి ఎక్కువైందన్నారు. తామంతా అభద్రతా భావంలో వున్నామని తెలిపారు. మా హక్కులు సాధించుకోవడానికి ఈ నెల 20వ తేది నుండి నిరవధిక సమ్మె చేయడానికి సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న 25 వేల మంది ఉద్యోగులు జెఎసిగా ఏర్పడి నిర్ణయించామన్నారు. అందులో భాగంగా ఈ నెల 11వ తేది చలో అమరావతి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుజ్జయ్య, మంజుభార్గవి, రామారావు, మాధవరావు, ప్రసన్నకుమార్, రజనీకాంత్, సీనయ్య, నాగలక్ష్మి, శ్రీలత, మమత, దేవసేన తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కస్టమర్ మద్దతు చర్యలు ప్రారంబించిన టొయోటా

**నెల్లూరు, డిసెంబరు7 ప్రభాతవార్త-విద్య** ఆంధ్రా, తమిళనాడుల్లో మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాలో తమ వినియోగదారుల మద్ ్దతు చర్యలు ప్రారంభించటం జరిగిందని టోయోటా కిర్లోస్కర్ మోటార్స్ బిజినెస్ యూనిట్ ఉపాధ్యాక్షులు తకాషి టకామియా పేరొ ్కన్నారు. గురువారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు టోయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) చెన్నై, ఆంధ్రాలోని నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, గుంటూరుల్లో ప్రత్యేక సహాయక చర్యలు ప్రారంబించటం జరిగిందన్నారు. ఎటిఎం, దాని భాగస్వామి డీలర్స్‌తో కలిసి అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్‌ను ఏర్పాటుచేయటం జరిగిందని, అత్యవసర సమయంలో వినియోగదారులు ఈ నెంబర్‌కు కాల్‌చేసి తమ సేవలు వినియోగించుకోవచ్చన్నారు. తమ సర్వీసు భాగస్వాములు వినియోగదారులకు డోర్‌స్టెప్ పికప్, డ్రాప్ సర్వీసులు అందిస్తున్నారని గుర్తుచేశారు. విపత్కర పరిస్థితుల్లో తాము తమ వినియోగదారులకు అండగా ఉండేందుకు వారికి ధైర్యం చెప్పేందుకు తాము ఎల్లప్పుడు ఉంటామన్నారు. మరిన్ని వివరాలకు నగరంలోని హర్షటోయోటా 7331100587, 7331100750, 587 నెంబర్స్‌కు కాల్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుతో మంచి వ్యక్తిని ఎన్నుకోవాలి



నెల్లూరు డిసెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం కక్షలు, దాడులు, పగలు, ప్రతీకారాలకి తావులేకుండా, ప్రజలకు సేవచేసే వ్యక్తికి ఓటు వేసి మన హక్కులను కాపాడుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ ఓటర్ నమోదు కార్యక్రమం డిసెంబర్ 9వ తారీఖున ముగుస్తుండడంతో నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు ప్రజలను ఉద్దేశించి ఓటు రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధమని, మనం వేసే ఓటు ఎలాంటి వారికి వేస్తున్నమనే దానిని గుర్తుంచుకుని వేయాలన్నారు. తాను ప్రజాప్రతినిధిని అని మరచిపోయి ఇతరులపై దాడులకు దిగుతున్న నేతలకు ఈ ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని, అది ఇతరులకు ఒక గుణపాఠం కావాలన్నారు. మనం వేసే ఓటు మన భవిష్యత్తు, మన భవిష్యత్తుని నిర్ణయిస్తుందన్నారు. విలువలు ఉన్న నాయకుడినే ఎన్నుకుని జిల్లా, రాష్ట్ర భవితను కాపాడాలని కోరారు. ప్రతిఓటు ఒక్క ఓటు కీలకమైనదేనన్నారు. టీడీపీ కార్యకర్త తమ పరిధిలోని ఓటర్లను నమోదు చేసేందుకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఓటు నమోదు కార్యక్రమం రెండురోజులే ఉందని, ఓటు లేనివారు, 18 ఏళ్ళు నిండినవారు తప్పనిసరిగా తమ ఓటన్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయం



నెల్లూరు డిసెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం మిచౌంగ్ తుఫాను కారణంగా భారీవర్షాలతో తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతలాకుతలమైన విద్యుత్ సరఫరాను అతితక్కువ సమయంలో పునరుద్ధరించడంతో విద్యుత్ అధికారులు, సిబ్బంది అందించిన సేవలు ప్రశంసనీయమని ఏపిఎస్‌పిడీసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోషరావు పేర్కొన్నారు. గురువారం విద్యుత్‌భవన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గృహ, తాగునీటి సరఫరా కోసం అవసరమైన విద్యుత్ సర్వీసులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించినట్లు తెలిపారు. నీటి ప్రవాహం తగ్గిన తరువాత శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తు పనులను పూర్తి చేస్తామని సంతోషరావు వివరించారు. భారీవర్షంతో సంస్థ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన 11.53లక్షల విద్యుత్ సర్వీసులను గురువారం సాయంత్రానికి పూర్తి సరఫరాను పునరుద్ధరించామన్నారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్‌ఫ్రీ నంబర్ 9133331912కి చాట్ చేసి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని, తద్వారా సిబ్బంది ఆ సమస్యలను పరిష్కరిస్తారాని సంతోషరావు వెల్లడించారు.

## సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ



సైదాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త మండల పరిధిలోని రామసాగరం గ్రామ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు అమలు చేస్తున్న 31 పథకాలకు సంబంధించిన పథకాలబోర్డును గ్రామ సర్పంచ్ ముత్తుకూరు వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో గురువారం అధికారులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా రామసాగరం గ్రామంలో ప్రభుత్వం అందించిన పథకాలకు సంబంధించి ఎంత మంది ప్రజలు లబ్దిపొందారో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ ఆరికట్ల రాజశేఖర్‌నాయుడు, ఎంపీటీసీ చలపాటి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, వ్యవసాయ సహాయకులు సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్ కురుగొండ్ల వెంకటేశ్వర్లు, గృహసారధులు రేణుక, వినయ్, కృష్ణవేణి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో ఉద్యాన రైతులకు అపార నష్టం



సైదాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త మండలంలోని నిమ్మ, బొప్పాయి, మిరప సాగు చేస్తున్న రైతులకు తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతినడంతో అపార నష్టం వాటిల్లింది. అయితే రైతులకు కలిగిన నష్టాన్ని పరిశీలించాల్సిన అధికారులు రాకుండానే కిందిస్థాయి సిబ్బందిని పంపించి పరిశీలించగా వారు బొప్పాయి 72 హెక్టార్లు, మిరప 107 హెక్టార్లు, నిమ్మ 430హెక్టార్లు తదితర పంటలకు సంబంధించి మొత్తం 623.20 హెక్టార్లు రైతులకు నష్టం జరిగిందని గుర్తించారు. కానీ ఉద్యానశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా దెబ్బతిన్న పంటలపై కన్నెత్తి చూడకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు దృష్టి సారించి తీవ్రంగా నష్టపోయిన ఉద్యాన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## శ్రీరాజరాజేశ్వరీదేవి, కాశీవిశ్వేశ్వరస్వామి సన్నిధిలో నవగ్రహా ప్రతిష్టా కార్యక్రమం



సంగం డిసెంబర్ 7 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని తిరమనకొండపైన వెలసియున్న శ్రీరాజరాజేశ్వరీదేవి, కాశీవిశ్వేశ్వరస్వామి వారి సన్నిధిలో అత్యంత భక్తి శ్రద్ధల నడుమ నవగ్రహాప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీఠాదిపతులు రాజరాజేశ్వరానందస్వామి నేతృత్వంలో నిర్వహించారు. వేదపండితులు లక్ష్మీనారాయణ, వెంకటరమణా పూజా కార్యక్రమాలు ప్రతిష్టాకార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాజరాజేశ్వరానందస్వామి భక్తులకు నవగ్రహాల యొక్క విశిష్టత గురించి తెలియజేశారు.

## టాటా నుండి రవాణాకు నూతన ఉత్పాదనల విడుదల

**నెల్లూరు, డిసెంబరు7 ప్రభాతవార్త-విద్య** భారతదేశంలోఅతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన తమ సంస్థ నూతన ఉత్పాధనలను విడుదల చేయటం జరిగిందని టాటా మెటార్స్ ఎగ్జిక్యూటివ్ ౖరెక్టర్ గిరీష్ వాఘ్ పేర్కొన్నారు. గురువారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మెదటి మరియు చివరి అంచె రవాణాకు అనువైన సరికొత్త ఇంట్రా వి70, ఇంట్రావి20గోల్డ్, ఎస్ హెచ్‌టి ప్లస్‌ను ఆవిష్కరించామన్నారు. అత్యంత సుదూర ప్రాంతాలకు అధికమైన లోడును అత్యల్ప దరల్లో చేరవేసి వాహనదారులకు లాభాలను చేకూర్చేవిధంగా తమ వాహనాలను రూపొందించటం జరిగిందన్నారు. తమ సంస్థ ప్రసిద్ధిచెందిన వి50 ఏస్ డీజిల్ వాహనాల్లో మెరుగైన మెడెల్స్‌ను ఉత్పత్తి చేయటం జరిగిందన్నారు. వినియోగదారులకు వానిజ్య వాహనాలు, పికప్‌లు, జీవనోపాధిగా ఉంటుందన్నారు. వేగవంతమైన అభివృద్ధి, ఈ కామర్ ్స మరింత వేగంగా అభివృది చెందటంతో లోడ్ వాహనాలకు భారీ డిమాండ్ ఏర్పడిందన్నారు. అత్యల్ప ధరల్లో నాణ్యమైన వాహనానుల వినియోగదారులకు అందించటమే లక్ష్యంగా తాము అనేక ఏళ్లుగా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. టాటాఇంట్రా వి70 మెరుగైన డ్యూరబిలిటి, 1.5డీజిల్ ఇంజన్, 9.7 అడుగుల బలమైన లోడ్‌బాడీ కలిగి ఉందన్నారు. ఇంట్రా వి20గోల్డ్‌లో 800 కెఎంస్ రేంజ్, 1200కిలోల లోడ్ పే సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఏస్ హైటెక్ ప్లస్‌లో వానిజ్య వాహనంగా ఉందన్నారు. ఎప్పటిలాగానే ప్రస్తుత నూతన ఉత్పత్తులను కూడా వినియోగదారులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించేది కులగణన సర్వే

**కావలి రూరల్, డిసెంబరు 7 ప్రభాతవార్త** రాష్ట్ర భవిష్యత్‌ను, విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించేది కులగణన సర్వే అని దానిని దృష్టిలో పెట్టుకొని సమర్దవంతంగా ఎటువంటి తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. కావలి ఎంపిడివో కార్యాలయంలోని సమావేశ మందిరంలో కావలి ఎంపిడివో ఎ.వి.కృష్ణమోహన్ అధ్యక్షతన గురువారం కావలి మండలంలో జరుగుతున్న కులగణన సర్వేకు సంబంధించి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, ఫషరీస్ ఎడి శ్రీనివాసరావు, మున్సిపల్ డిఇ సాయిరాం, వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు, కావలి పట్టణ జెసిఎస్ కన్వీనర్ కనపర్తి రాజశేఖర్‌లు మాట్లాడారు. ఈ కులగణన సర్వే ఈ నెల 18వ తేది నుండి 31వ తేది వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఈ సర్వే యాప్‌లో ఎటువంటి తప్పులు లేకుండా పొందుపరచాలని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సర్వేని చేపట్టడం జరిగిందన్నారు. ఎప్పుడో చేసిన సర్వేని అమలు చేసుకుంటున్నామన్నారు. అందుకే ఈ సర్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టాలన్నారు. ఏ కులానికి చెందిన వారు ఎంతమంది వున్నారు, వారి ఆర్థిక స్థితిగతులు, వారి పరిస్థితులు తెలుసుకోవడానికి ఈ సర్వేని ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని తూతూ మంత్రంగా కాకుండా ప్రజలు ఇచ్చే సమాచారాన్ని మాత్రమే పొందుపర్చాలన్నారు. సొంత నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ఎలాంటి తప్పులు చేయకుండా సర్వే సమర్దవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, విఆర్వోలు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.